శ్రీ భీమలింగేశ్వర శతకము

13519

శుభమస్తు.

శ్రీ

భీమలింగేశ్వరశతకము.

ఇయ్యది

పల్నాడుతాలూకా జూలకల్లు గ్రామనివాసు[redacted]

శానంపూడి వరదకవి[redacted]

రచియింపబడి,

వినుకొండతాలూకా ముప్పాళ్ళ గ్రామ కాపు[redacted]

కాకుమాను కాశీవిశ్వనాధముగారి

ద్రవ్యసహాయముచే

గుంటూరు: కన్యకా ముద్రాక్షరశాలయందు

పెండేల చక్రపాణి సోదరులచే ముద్రింపబడియె.

మొదటి కూర్పు 250 ప్రతులు.

1924

శుభమస్తు.

శ్రీ

భీమలింగేశ్వర శతకము.

ఇయ్యది

పల్నాడుతాలూకా జూలకల్లు గ్రామనివాసుడగు

శావంపూడి వరదకవిచే

రచియింపబడి,

వినుకొండతాలూకా ముప్పాళ్ళ గ్రామకాపురస్థుడు

కాకుమాను కాశీవిశ్వనాధప్పగారి

ద్రవ్యసహాయముచే

గుంటూరు: కన్యకా ముద్రాక్షరశాలయందు

పెండేల చక్రపాణి సోదరులచే ముద్రింపబడియె.

మొదటి కూర్పు 250 ప్రతులు.

1924

అంకితము.

సీ॥ కడుభరమయిన నీ ♦ గర్భంబునం దాల్చి
గాంచితిమమ్ముల ♦ గారవమున
సంరక్షఁగావించి ♦ చదివించి బుద్ధుల
గఱపితి వన్యూన ♦ కరుణకలిమి
నట్టి నీదు ఋణమ్ము ♦ నంతయుఁ గడవంగ
రాక యుండిన నాక ♦ రవ్వయేని
దీర్పఁగాఁ మదినెంచి ♦ దటవుగఁ నీ భీమ
లింగశతకము నో ♦ సంగినాఁడ

గీ॥ గృతి గ్రహింపుము బిడ్డల ♦ కింపునింపు
దీవనలు సల్పి మనుపుము ♦ దీర్ఘమతిని
రామయామాత్య గృహిణి, సా ♦ ధ్వీమతల్లి
విష్ణుపదపద్మరోలంబ ♦ వేంకమాంబ!

శ్రీరాములు.

శ్రీభీమలింగేశ్వరాయ నమః

భూమిక.

సుహృదులారా!

శ్రీమదవాఙ్మానసగోచరుండగు, యీశ్వరుని సృష్టియందు మానవజన్మ మత్యుత్తమమయినదిగా బరిగణింపఁబడుచున్నది. అందు వారికి శతకములు సత్ప్రవర్తన మలవడఁజేయునను మాట నిజమని బుద్ధిమంతు లంగీకరింపక పోరు. మన తొల్లిటి కవీంద్రులు, శతకముల పలువిధములుగ, వ్రాసియున్నారు. (అనగా) భక్తివైరాగ్యచరిత్ర నీతివిషయాకములచే వెలయుచున్నవి. నేనును యొకశతకమును మాస్వగ్రామనిలయుఁడగు, జూలకంటి భీమలింగేశ్వరుని పేర 1922 సంవత్సరము, ఆగష్టు 28 తారీఖున వ్రాయ నుత్సుకుఁడనై దాదాపు, పదిపద్యములు వ్రాయుసరికి "పూర్వజన్మకృతంపాపం వ్యాధిరూపేణబాధిత" మ్మను, యార్యవచనసరణి, ప్రబలముగు జాడ్యమావేశించినది, ఆ వ్యాధితో పదిమాసములు బాధనొంది, వ్యాధినివృత్తినగుచు, తరువాత నోపిక కొలంది నప్పుడప్పుడు కొన్నిపద్యములు వ్రాసి మొత్తము యేబది పద్యములు వ్రాయుసరికి ప్రస్తుతము నేనుండిన మేళ్లవాగుస్కూలు నుండి, ముప్పాళ్లస్కూలునకు తృతీయోపాధ్యాయుఁడనుగా మార్పఁబడితిని అచట మిగతపద్యములను కొద్దికాలములోనె వ్రాసి, శ్రీ-భీమలింగేశ్వరునికి సమర్పించినాఁడ

శ్రీభీమలింగేశ్వరుఁడు పలనాడుతాలూకా జూలకల్లు గ్రామమున వెలసియున్నాడు. ఆదేవుని, కాకతీయరాజుల కాలములో ప్రతిష్ఠ చేసినట్లు తద్దేవాలయ ప్రాంగణ ప్రాచీన శిలాశాసనములవలన తెలియు వచ్చుచున్నది. శ్రీభీమలింగేశునికి నిత్యనైవేద్యదీపారాధన యుత్సవములు మొదలయినవి జరుగగలందులకుగాను తగిన భూవసతి కలిగియున్నది. శ్రీస్వామివారి యాజమాన్యమువహించి, ఏతత్పట్టణవాసులగు

గుంటుపల్లివారివంశీకులు నేటివరకు కార్యక్రమములు నిరాటంకముగా జరుపుచున్నారు. సుహృదులగు బుధవరులు నేను వ్రాయుట కిదియే ప్రథమమైనందున నాయందు పరిపూర్ణాదరమునుజూపి యేతచ్ఛతకమున గల తప్పుల నొప్పులుగా భావించి మన్నింపవలయునని ప్రార్థించుచు నింతతో విరమించినాఁడ.

శ్రీ వినుకొండ తాలూకా ముప్పాళ్ళ గ్రామ వాస్తవ్యులును వైశ్యకులసంభవులును అగు శ్రీ కాకుమాను కాశీవిశ్వనాథముగారు యీ శతక మచ్చుఁ గూర్ప ద్రవ్యసహాయముఁ జేసిరి గనుక వారు వారి వంశీకులు పుత్రపౌత్రప్రపౌత్రులచేఁ బరగి వారాచంద్రతారార్కస్థాయిగా ప్రపంచమున భాసిల్లుదురుగాత యని ఆశీర్వాదమొనర్చి వారి వంశ మభివర్ణించుచున్నాను.

ముప్పాళ్ళ
10-6-1924

ఇట్లు బుధజనవిధేయుడు,
శానంపూడి వరదకవి.

అభిప్రాయము.

రుధిరోద్గారి నామసంవత్సర పుష్య శు ౬ లు స్థిరవారము.

ఉ॥ తల్లి ఋణంబుదీర్పఁగ సు ♦ ధారసబిందులుచిందు వాణిచే
నల్లిన భీమలింగశత ♦ కార్థములంతియొ, విశ్వనాథ ! నీ
వల్లను ముద్రితంబగుట ♦ వల్లనుగా ? వరదాఖ్యునిన్ను నిం
దెల్లరు సన్నుతించుటలు ♦ యిట్టిదిగా చరితార్థమెన్నగాఁ॥

ముప్పాళ్ళ,
10-6-1924.

ఇట్లు విన్నవించు,
కింతాడ వీరభద్రాచారి.

శ్రీభీమలింగేశ్వరాయ నమః

వంశవర్ణనము

సీ॥ శ్రీరమణీమణీ ♦ సేవితపాదరా
జీవద్వయుండే శు ♦ భావహుండు?
సజ్జనస్తవనీయ ♦ సద్యశఃపరిపూరి
తాశావకాశుఁడే ♦ యలఘుగుణుఁడు?
మంగళకరమైన ♦ గంగాస్రవంతినీ
ప్రభవకారణుఁడే ♦ ప్రభావశాలి?
వందారుసనకస ♦ నందనాది మునీంద్ర
వర్ణితోదీర్ణుఁడే ♦ వరచరిత్రు
గీ॥ డట్టి సర్వేశుఁ డవ్యయుఁ ♦ డతులితుండు
శంఖచక్రగదాదిప్ర ♦ శస్తకరుఁడు
పవలురేయిని జేయు క ♦ న్గవలవాఁడు
శ్రీయుతాకారుఁ డాది నా ♦ రాయణుండు॥ 1

ఉ॥ ఆ వనజాక్షునాభికమ ♦ లాంతరమందు జనించె స్రష్ట యా
పావను, నూరుసీమను భ ♦ వంబును జెంది, తృతీయవర్ణులై
శ్రీవిభవాభిరాములయి ♦ శ్రీవరుపాదసమర్చనార్హులై
శ్రీవిలసిల్ల వైశ్యులన ♦ జెల్వున నొప్పిరి వారిలోపలన్॥ 2

సీ॥ శ్రీకటాక్షస్ఫూర్తి ♦ జెల్వొంది శోభను
పూనువారలు కాకు ♦ మానువారు,
అమరేంద్ర భోగ ♦ భాగ్యము లొంది
వర్ధిష్ణులైనవారలు కాకు ♦ మానువారు,
శ్రీవరు పదపద్మ ♦ సేవచే పావను
లైనవారలు కాకు ♦ మానువారు,
సజ్జనస్తవనీయ ♦ సౌజన్యకమనీయు
లైనవారలు కాకు ♦ మానువారు,

గీ॥ అట్టి కాకుమాను సువంశ ♦ మందుబుట్టి
సరగ నాభిల్లగోత్రప్ర ♦ శస్తినొంది
ధీరుఁడై మించి సిరులచేఁ ♦ బేరుఁగాంచి
బసవయాఖ్యుండు చెన్నొందు ♦ వసుధయందు॥ 3

ఆ॥ వె॥ ఆబసవయపేర్మి ♦ యలరార ముప్పాళ్ల
పురమునందు వాస ♦ మునుకరంబు
జతనపరచి ప్రేమ ♦ శాయమ్మయనుజోటి
వలనగాంచె తనయ ♦ వర్గమెలమి॥ 4

వ॥ అందు,

సీ॥ కుటిలవిరోధియా ♦ కోటయనాముని
రమణీయుఁడైనట్టి ♦ రామసెట్టి
విశ్రుతయశుఁడగు ♦ వేంకటరాముని
కలితసద్గుణుని రం ♦ గయ్య ఘనుని
సజ్జనగణ్యుఁడౌ ♦ జగ్గయ్యయనువాని
లలితలక్షణ ముఖ్య ♦ లక్ష్మణాఖ్యు
లను పుత్రకులపేర్మి ♦ నాఱ్వురగనియె వా
రలలోన ధీరుఁడౌ ♦ రంగయ ముద

గీ॥ మున ననంతమ పెండ్లాడె ♦ ధనదసఖుఁడు
శైలజాతను గైకొన్న ♦ చందమునను
సర్వసంపదల బొదలి ♦ సర్వభోగ
మహిమచే జెల్వొంది భూతి ♦ రహి వెలింగ॥ 5

మ॥ ఘనుఁడా రంగయసెట్టి ప్రేమ వెలయం ♦ గా గాంచె సత్పుత్రులన్
కనదాకారుల నారసింహ బసవా ♦ ఖ్య శ్రేష్ఠ పట్టాభిరా
మన కృష్ణమ్మనబోలు నల్వురను స ♦ మ్యక్ప్రీతి రామాది నం.
దనులం గాంచిన మేటి పంక్తిరథుఁ డౌ ♦ న్నన్ వీనికిన్ జోడునా॥ 6

మ॥ వరసౌభాగ్యవిభూతి సిద్ధుడగు నా ♦ పట్టాభిరామయ్య య్యు
ర్వర మాణిక్యమనంగబోలు చెలిని ♦ రంగారఁ బెండ్లాడ సా

గరకన్యన్ హరి పెండ్లియాడు పగిదిన్ ♦ కంజాతసంజాతుఁడే
డ్త్రఱ, వాణింగ్రహియించు నట్టులుగ సత్ప్రీతిన్ విడంబించుచున్ ॥ 7

చ॥ ఫలముకొలంది వర్తనము, ♦ భాగ్యముకొద్దియు కీవి, వైదుషీ
కలనకొలంది ధర్మమును, ♦ కాంతకొలంది ధనార్జనంబు ని
శ్చలముకొలంది భక్తియును, ♦ శక్తికొలంది వ్రతాదిదీక్షలున్
సలుపు నిరంతరంబు నరు ♦ సంబున రామయ శ్రేష్ఠి చూడగాన్ ॥ 8

మ॥ వరపీతాంబరభక్తిశీలుఁడగునా ♦ పట్టాభిరామయ్య క్ర
చ్ఛుఱ మాణిక్యమునందుగాంచె సుతులన్ ♦ సంపత్కళోపేతులన్
స్థిరకార్యక్రము నారసింహమును కా ♦ శీవిశ్వనాథాఖ్యునిన్
హరి పద్మోద్భవు మన్మథుంగనిన య ♦ ట్లామోదచిత్తాబ్జుఁడై ॥ 9

గీ॥ వారిలో విశ్వనాథము ♦ భూరిప్రేమ
చెలఁగి యర్వపలి సువంశ ♦ శీతకరుఁడు
సుబ్బిసెట్టి కొమారిత ♦ సుగుణ నిలయ
కనక మాంబను పెండ్లాడి ♦ కలితభోగ
విభవుఁడై మించె నింద్రుని ♦ వివిధదశల॥ 10

ఉ॥ ఆదటఁ గొన్నిరోజులకు ♦ నాకనకాంబ గతించ నాసతీ
సోదరి నన్నపూర్ణమను ♦ సోయగ మొప్పగ పెండ్లియాడి స
మ్మోదముతోడనుండె దగ ♦ పూర్వము శర్వుఁడు దక్షపుత్రునిన్
శ్రీదనరంగ గైకొనఁగ ♦ త్రెళ్లగ శైలజఁగొన్న పోలికన్॥ 11

ఉ॥ ధీరగుణుండు భూసురుఁడు, ♦ దివ్యకళావిభవుండు భూరి షే
ధారమణీయుఁడార్యుఁడు స ♦ ధర్ముఁడునై వెలుఁగొందునట్టి పో
ట్లూరిసువంశజాతు సుగు ♦ ణోజ్వలభాసితు వేంకటాద్రిచేఁ
గూరిమికార్యముల్ జరుపు ♦ కొందువహా! సిరిలేరు నీకిలన్॥ 12

ఉ॥ లక్షలకొద్ది ద్రివ్యము స ♦ లక్షణమొప్పఁగ గల్గినీవు! నా
యక్షపతిం హాసించితివి ♦ యౌర! మదీయమునైన యీలలా
ఁటేక్షణభక్తియుక్తమగు ♦ నీశతకంబును యచ్చుఁగూర్ప నీ
వే! క్షితిసీయనంచనఁగ ♦ వేమరుమోదము నొంది ద్రవ్యమున్
దక్షతనిచ్చఁగా పరమ ♦ ధార్మికుడంచని మెచ్చునట్లుగాన్॥ 13

గీ॥ అట్టి శ్రీకాశివిశ్వనా ♦ థాఖ్యగు_ప్త
జగతి పుత్రపౌత్రులచే ప్ర ♦ శ_స్తగరిమ
నొప్పి సిరులచే భాసిలి ♦ యుండుగాత
తలఁప చంద్రుండు తారలు ♦ దనరు వరకు॥ 14

ఆ శీ స్సు.

శా॥ శ్రీమాన్యుండు సరోజలోచనుఁడు గా ♦ రీనాథవంద్యుండు ప్రో
ద్దామానంత కళావిభాసురుఁడు శు ♦ ద్ధసాన్వంతయుక్తుండునా
శ్రీ ముప్పాళ్ళపురాధినాయకుఁడు ల ♦ క్ష్మీనారసింహుండు సు
క్షేమం బొప్పఁగఁ బ్రోచుఁగాక సతము కా ♦ శీవిశ్వనాథాఖ్యునిన్ ॥15

సీ॥ సతతంబు నాయకు ♦ సగముమైఁదాల్చి య
శము గాంచిన గిరి ♦ జాపురంధ్రి
నాయకు నెదపైని ♦ పాయక వసియించి
చెలువొప్ప సిరులిచ్చు ♦ తలిరుబోఁడి
చెలువుని నోటిలో ♦ మెలఁగుచు పలికించు
జలజాతపాణియౌ ♦ పలుకుఁజెలువ
సర్వమంగళశుభా ♦ స్పదవృత్తి దనరారు
కల్యాణి కన్యకా ♦ కంబుకంఠి

గీ॥ చెలిమి, శ్రీ కాకుమానువం ♦ శీనుఁడైన
కాశివిశ్వనాథునికి దీర్ఘా ♦ యువొసఁగి
బ్రోచుచుందురుగాత కా ♦ రుణ్యమునను
సిరులు చేకూర్చి సతము ప్ర ♦ సిద్ధగరిమ॥

స్వస్త్యస్తు.

శ్రీరాములు.

పీఠిక.

భీమలింగేశ్వరశతకమును గుఱించి పండితాభిప్రాయము.

సోదరులారా!

ప్రకృత మీభీమలింగేశ్వర శతకమును వ్రాసిన శానంపూడి వరదకవి పల్నాడు తాలూకా జూలకల్లు గ్రామవాసుఁడని ఈయన మా గ్రామమునంగల ఎలిమెంటరీపాఠశాలలో తృతీయోపాధ్యాయుడుగా నియమింపబడినప్పటినుంచి మాత్రమే గుఱుతు. అందు నీ నందవరీక శాఖీయులలో గవిత్వమునల్లఁగలవా రెచ్చటనో యాఁడుగజ్జలవలె ప్రపంచమునందుండిరే కాని విరివిగా లేరనుట నిర్వివాదాంశము. ఆ యున్నవారైనను, జాలవరకు ప్రాగ్దేశమున నుండిరను కింవదంతియే గాని పలునాటిసీమనుగూడ గలరని వినియైన నెఱుంగ. ఆ పలునాటి సీమలో సామాన్యముగా దద్వంశీయు లుండిరని మాత్రము వినికి అంతియేగాని, యీమాత్రపు ధారాశుద్ధియు, రసపుష్టియు భావవైశద్యతయు గల కవిత్వమును జెప్పువారును వెలసిరని కర్ణానందముగా వినునంతటి భాగ్యదశ నాకలవడునని యీశతకమును జూచునంతవరకు నేననుకొనుటకే యవకాశము లేకుండెడిది. ఈకవి తన శతకమును, పరిష్కరణమునకై నాకడకు గొనితెచ్చి భక్తిపూర్వకముగాఁ నొసగినంత నాకు గలిగిన యానంద మింతయని జెప్పుటకుగాని వ్రాయుటకుగాని, వలనుపడదు. అటుపై నీకవిచేతనే పద్యముల నన్నింటిని చదివించి, అవసరమగుపట్ల సవరించి మరల శతకము నొసంగునప్పుడు "ఈసారి వ్రాయు నేగ్రంథమునైనను, కేవల సంస్కృత పదభూయిష్ఠముగనే, కవిత చెప్పవలెననెడు యభిప్రాయమును మార్చుకొని, సర్వజనరంజకముగ, జక్కఁగ మనమందరమును, మాటలాడుకొను ముద్దుమాటలనే కవిత్వమున నుపయోగించుచు, నందరిచే పొగడ్తగనుట మంచిది" అను చిన్నిసలహా నొసంగి నాయభిప్రాయ మిదియని, వ్రాసి యొసంగి

వాడను, కవిలోకమంతయు, నీనాసలహానే యనుకరించి యాయవకట్టి యభిమతేము కలుగునట్టుల నభిప్రాయము నొసంగి తమ యాశీర్వచనములచే, నీబాలుని, యశోన్నతుగా నొనరించ ప్రార్థించుచు, నింతతో విరమించినాడ. పండితులును, నాకవి వ్రాయుటకిదియే ప్రారంభదశ యగుటచే దోసఁగులనెన్నక యుత్సాహమును గల్పించవలెనని మనవి చేయుచున్న వాడ!

ఉ॥ వ్రాయుఁడుపద్యముల్ కవులు◆ వాహ్వారెయంచని మెచ్చునట్లు గ
ర్వాయతులెల్ల శీర్షముల ◆ బ్రద్దలుకొట్టుక, నీల్గునట్లు మి
త్రా! యవినీతదుర్మదవి ◆ దారణదారుణ సంస్కృతాంధ్రవి
ద్యాయుతబాణధారణ చ ◆ ణా! వరదార్యకవీంద్ర సంస్తుతా!

ముప్పాళ్ల.
22-11-23.

ఇట్లు,
గోపాలుని హనుమంతరాయశాస్త్రి.

శ్రీ శుభమస్తు.

అ భి ప్రా య ము.

గీ॥ పృథుమన శుద్ధిగూర్చు నీ ◆ భీమలింగ
శతకమును జూచినాఁడ సు ◆ శబ్దములను
భావపరిణామముల ◆ భక్తిపరతనొప్పె
మహితగుణసాంద్ర వరదయా ◆ మాత్యచంద్ర॥

మ॥ కరముఁ భక్తిని నీపయిఁ శతకముఁ ◆ గావించె శార్దూల గం
ధరదిప్రాంచిత వృత్తరత్నముల శా ◆ నంపూడివంశీనుఁడీ
వరదామాత్యకవీంద్రుఁడిద్ధవర కా ◆ వ్యంబుల్ రచింపంగనీ
యర దీర్ఘాయువు సౌఖ్యసంపదలు దే ◆ వా! భీమలింగేశ్వరా!

ముప్పాళ్ళ,
12-1-24.

పోతరాజు లక్ష్మీనరసింహ కవి.
అష్టావధాని.

శ్రీరామములు.

శ్రీభీమలింగేశ్వరాయ నమః.

దండకము

శ్రీమన్మహాదేవదేవేశ! సోమార్కజూటాగ్ర! భూమీధరాధీశ కన్యామనఃపద్మషట్పాద! శ్రీదా! సుధాధామసుందాస! బృందారకాధీశ దంతావళశ్రేష్ఠసద్గోదధీట్కుంద, డిండీర, ధావళ్యకీర్త్యుజ్జ్వలా! శ్రీగళా! కాలకాలా! భుజంగేశకేయూర! పీయూష [illegible] వైశ్వానరాక్షా! సురాధ్యక్ష! దక్షాధ్వ [illegible] సుశేషా! కోటిసూర్యక్షశౌర్యా! శ్రితస్వాశ్రితానీక [illegible]! మోహా [illegible] నాదు హృత్పద్మమం [illegible] నిల్పి కొల్వంగ [illegible] నీదయం జూపి నన్నేలగా రాద వాంఛేశ [illegible] వాణీశ బృందారకాధీశ్వరాదుల్ [illegible] పాదుకొల్వంగ లేకె, బుధారాధ్య [illegible] మెక్కి ఇంద్రాదులన్ గాసిపెట్టంగ [illegible] నీకడం జేరంగా సోకు పెన్మాయ [illegible] సిందేలుగా, మేరు శైలంబు చాపంబు [illegible] గా మించు ప్రాబల్యులన్ మాంత్రికుల్ జేయ [illegible] ట్టగా జేసి బల్ దిట్టనై కొట్టి, చేపట్టవే [illegible] సదామోదసంచారులై పారులై [illegible] నిరాహారులైన [illegible] దీపింప ఘోరాటవిన్ సత్తపంబుండగా జేయు [illegible] మూఢుండ క్రూరుండ [illegible] నిన్నెన్నగా నేర్తునే [illegible] యాపన్న భక్తాదరా! ధాత్రి పుట్టించగా [illegible] రుద్రాది నామంబులందాల్పవే! [illegible] చూడంగా నీట వ్యోమంబునన్ గాలినిన్ వహ్నినిన్ భౌతికంబైనయా వత్ప్రపంచంబులన్

లీలలీనుండవై వెల్గవే నిర్వికల్పా! ధరన్ దారపుత్రాదిసంపన్నతారూఢి
చే పామరుల్ క్రొవ్వినీనామచింతార్భటిన్ గానగాలేక, దుర్వారదుర్గంధ
సంకాశితంబైన, పంకంబునంజొత్తు రవ్యాజమైనట్టి మీనామసంకీర్తనా
లోలచేతస్కులన్ జేయఁగానెంచవే క్రూరరాత్రించరధ్వంస శ్రీజాల
కల్పాన శ్రీభీమలింగేశ నేదండకంబొండు నీనామరూపంబులం జేసియర్పిం
చితిన్ దీనిరత్నోరుహారంబుగాఁ దాల్పవే! నాపయిన్ నీకృపన్నిల్పవే!
శూలహస్తా! నమస్తే నమస్తే నమస్తే నమః॥

శ్రీ రాములు.

శ్రీ

భీమలింగేశ్వర శతకము.

శ్రీవాణీశ ముఖామరప్రకరసం ♦ సేవ్యాంఘ్రిపంకేరుహా!
భావాతీతసుమంగళాంచితగుణా! ♦ భద్రేభచర్మాంబరా!
ధీవిభ్రాజిత! దాసకల్పకుజ! ధా ♦ త్రీభృన్నివాసోన్నతా!
గ్రావాధీశకుమారికారమణ! భ ♦ ర్గా భీమలింగేశ్వరా! 1

శా॥ గౌరీమానసపుష్కరభ్రమర! గం ♦ గాభంగజూటాగ్రశో
భారాజార్ధ! గిరీశ! భీమ! హర! శ ♦ ర్వా! భోగిరాడ్భూషణా!
మేరుగ్రావశరాసనా! గిరిశ! గం ♦ భీరైక భావాంబుధీ!
పారావారనిషంగ! దీనహిత! సాం ♦ బా! భీమలింగేశ్వరా! 2

మ॥ ఘన సాహిత్యము లేదు, సూరిజనసాం ♦ గత్యంబుపూజ్యంబు, సా
ధన సంపత్తియశూన్యమిద్ధవరగ్రం ♦ థంబుల్ గనన్ లేదా క
ప్డునెటుల్ గాఁనొనరింతునో శతకమె ♦ ట్లో త్రోవదోచంగలే
దు నన్నున్ మించినకూర్మితోడఁగను మిం ♦ దున్ భీమలింగేశ్వరా! 3

మ॥ వరమౌనీశ్వర వాక్యసంకలిత భా ♦ వస్థైర్యవిఖ్యాత సుం
దరమూర్తిప్రభ నొందునీకు శతప ♦ వ్యశ్రేణినింగూర్పఁగాఁ
గరమే నెంచితి పామరుండనక నీ ♦ కారుణ్యముంజూపి సా
దర భావంబున నగ్రసేయు పరమా ♦ త్మా! భీమలింగేశ్వరా! 4

శా॥ స్వామీ! నీమహిమంబు గన్గొనఁగ నే ♦ శక్తుండనే? తొల్లినీ
సామోదంబగుభక్తిచేఁగొలిచి ర ♦ ఘా పాత్రుడైనట్టి యా
ధీమంతుండగు! మౌనిరాట్సుతుడనే ♦ దేవాదిదేవా భవ
త్తే మాధ్యంబగు దృష్టిచే గనుమయా! ♦ శ్రీభీమలింగేశ్వరా! 5

మ॥ నిను సేవించిన యట్టివారియఘముల్ ♦ నిర్మూలమైపోపునో
సనకాదిస్తుత పాదపంకరుహ! భా ♦ స్వత్కాంతిపుంజంబు గ
న్గొనిగాఢాంధము పాయునట్టుగ ♦ శివా! గోరాజ వాహా హరా!
ధననాధప్రియ! కావుమయ్య నను రు ♦ ద్రా! భీమలింగేశ్వరా! 6

శా॥ నీనామస్మరణైక దాస్యము ప్రభూ ♦ నీ దివ్యపాదాంబుజ
ధ్యానాసక్తియు నీకథాభజనముల్ ♦ తండ్రీ ప్రసాదింపవే!
నీనైర్మల్యఘృణారసంబాగిని రా ♦ నీయంగదే దీనుఁడన్
దీనాదిత్యమహీరుహా! శివ! శప ♦ ర్దీ భీమలింగేశ్వరా! 7

మ॥ సురదంతావళ పారిజాత రజత ♦ క్షోణీధ్రశుభ్రాబ్జ భా
స్వరడిండీర సుధాపయోధిదరశ్రీవా ♦ శీకరజ్యోత్స్నల బం
ధురశీతాబ్జభుజంగ కాశసమప్ర ♦ ద్యోతాంగసారభ్య కి
న్నరగంధర్వముఖాసురస్తుత ధురీ ♦ ణా! భీమలింగేశ్వరా! 8

మ॥ మదిఁనెల్లప్పుడు వ యతుండెగను నీ ♦ మాధుర్య సన్నామముల్
ముదమారంగను నిల్పుమోయనఘ! శం ♦ భూదీనబంధూ శుభా
స్పద నీనామముఁ దప్పనన్యము నే ♦ బాలింపనయ్యా ప్రభూ!
వదలంబోవను నీదు పాదములు శ ♦ ర్వా భీమలింగేశ్వరా! 9

మ॥ స్తుతిజేతుర్ భవదీయజూటదర గ ♦ ంగాశీత ఖ భాజాల సం
స్తుతమాగాంగఝురింబు పన్నగరాజ ♦ సోముల్ మదిన్ పాయకే

వెతలం బెట్టక యేలుమో యనఘ నీ ♦ వేదిక్కు నొండొల్ల నం
చితసాద్గుణ్యపరిభాకరప్రభవిభూ ! ♦ శ్రీభీమలింగేశ్వరా! 10

మ॥ తలమేనీనుహిమోన్నతుల్ బొగడ నీ ♦ ధ్యానింప కెల్లప్పుడున్
వెలిగాంచూచెడు మూర్ఖమానసులు యేవే ♦ శ్రీశుభోపేత వృ
ద్ధులుగా కంత్యమునందు దుర్భరమహా ♦ దుర్గాంతభీష్మాధిక
జ్వలనంబౌ నరకంబులంజొగుదు రీ ♦ శా ! భీమలింగేశ్వరా! 11

మ॥ అరయన్ సంతతమాత్మలోన శివనా ♦ దాబ్జంబులంగొల్చు యా
పురుషుం డెన్నడు నీశ్వరుండు హరిసం ♦ భూతార్వకంఠస్థ భీ
కరసుందరానినదంబులన్ వ్యమతురం ♦ గా దీనబంధూ ! సుధా
కరచూడామణి ! పార్వతీశ ! సుందర ♦ తూ ! భీమలింగేశ్వరా! 12

మ॥ శరణంటిన్ శివపాదపద్మములు కాం ♦ తున్ బట్టినానంటి నీ
వరరూపంబును జూపుమంటి నఘముల్ ♦ భంజింపవేయంటి బం
ధుర పేర్మిమాధుర్యమంటి దీనుడను న ♦ న్నున్ గావుముక్కంటి, సా
గరగంభీర ! జటాటవీనద గం ♦ గా ! భీమలింగేశ్వరా ! 13

శా॥ తండ్రీ నీభువనార సొంచగను ♦ క్రుద్ధప్రోద్ధతద్వీపినా
క్రాంద్రంబున్ గిరద్రుష్టిచేగనలునా ♦ గత్రైదశారాతినే
ఫుంఢేకస్ఫుట రూపబాహర సం ♦ భూతాగ్నినేత్రోజ్వాలా !
తీవ్రంబేలను నీదృష్టిగనరా ♦ దే ! భీమలింగేశ్వరా ! 14

మ॥ అర [illegible] వేళలను సత్ప్రాశ్వంకు ఖద్యోతమా
సురభూ [illegible] సాం [illegible] ఫల ♦ క్షుద్రద్రుమధుత్తూరమా
గరుడు [illegible] చగ సూరపిచ్చుకయుగున్ ♦ గంధేభమున్ దోమయా
కరసంఘుష్మశ్రీశూల ! సారబల ! భ ♦ ద్రా భీమలింగేశ్వరా! 15

మ॥ [illegible] బలిదో ♦ శ్రీ [illegible] దాల్చి నా
[illegible] ముంబుల్ గ [illegible] ంచి యీ
[illegible] ♦ ప్రజ్ఞంవ [illegible] మా
[illegible] ! [illegible] శైలసుత ♦ సంగా ! భీమలింగేశ్వరా! 16

శా॥ చింత [illegible] నిమనే ♦ జింతింతునశ్రాంతమున్
పంతింబాసులాతిజూముపధమా నా ♦ పైనం గోపంబా నీ

స్వాంతంబందు నిరాదరంబొ మరి ◆ నామేపాపంబొకో తెల్పి ర
వ్వంతైనంగృపనిల్పు దీనుడ ననంతా ! భీమలింగేశ్వరా! 17

శా॥ రారా శైలనికేతనా వడిని సం ◆ రక్షింపభక్తౌఘముల్
లేరేనీబలె ధైర్యశాలురు సురా ◆ లిం మేటిహాలాహలం
బారూఢస్థితి మెక్కజూచిరె యహా ◆ యాశ్చర్యమెంచంగ ని
న్నేరీతిం బొగడంగనేర్తుము కపర్దీ ◆ భీమలింగేశ్వరా ! 18

శా॥ రంగత్తుంగతరంగ గంగను సుమూర్ధ ం ◆ బందునూల్గొల్పియం
తం గౌరీప్రమదానురాగరతి స్వా ◆ ంబందు ప్రేరేపఁగా
నంగార్థంబునొసంగి వారలను తు ◆ ల ప్రేమభావింపవే
తుంగగ్రావనివేశ ! భక్తజన బం ◆ ధూ ! భీమలింగేశ్వరా ! 19

మ॥ మకుటాగ్రంబున రోహిణీపతిని, స ◆ వ్యాక్షాలభాగంబునం
దు కృపీటోద్భవు బాహుదండముల క ◆ ద్రూప్రోద్భవశ్రేణి గు
త్తుకఁగాకోలముదాల్చినట్టి పరిమా ◆ ప్మాజూడ నీకంటె శ్రీ
దకరాగ్రాంచిత కృష్ణసారసురివం ◆ క్య ! భీమలింగేశ్వరా ! 20

శా॥ మంజీరంబులు నీకు భీష్మవిషసు ◆ స్మస్ఫారకాంతిచ్ఛటా
గుంజన్మారుత భుక్ప్రసంఘములు యా ◆ ఖ్యల్ భాస్కరాబ్జాగ్నులెం
చం జాయామణి శక్తిరూపిణి యహా ◆ సామర్థ్యమొల్లైగదో
కంజాతోద్భవమూర్ధపాణి! హార ! ◆ ర్గా! భీమలింగేశ్వరా!

శా॥ ఎద్దేయొక్కగ వాహసంతతులు లే ◆ వే క్రూరసర్పంబులే
ప్రౌఢ్ఢుల్ భూషలుగా ధరించెదవు గా ◆ మ్ములేవె యొప్పారుల్
ప్రోద్దామస్థితిఁ గొండబండెదవు యిం ◆ పుగూర్పు కొ పేమియుర్
రద్దా నీహితుఁ డర్థనాయకుఁడె సా ◆ బా ! భీమలింగేశ్వరా ! 22

శా॥ అజ్ఞానాంధ కర్తినోదయము దే ◆ వా ! నిదురూపంబు, స
ర్వజ్ఞత్వంబుని దే భవవ్యమల ◆ భ సమ్యక్ప్రజ్ఞత్వాకూ
రా ? జ్ఞానానిసుసంపదంజెలఁగ కూ ◆ ర్పఁజూడవే ధుమణే !
విజ్ఞానంబున సేవజేసెదను ప్ర ◆ ఖ్యా ! భీమలింగేశ్వరా ! 23

శా॥ సాహంకారిత మన్మధుంపు సిసు దీ ◆ వ్యత్యూన బాణంబులన్
బాహాబాహినధజ్యధన్వుడయి స ◆ వ్యప్రౌఢిగా నేయఁగా

హాహాకారముసల్పు, భీమగతి నే ♦ త్రాగ్నిస్ఫురజ్జ్వాలచే
దేహాంతంబును జెందఁజేసితివి గా ♦ వా ? భీమలింగేశ్వరా ! 24

శా॥ నీదాసత్వముచేతనే జగము వ ♦ ర్ణింపంగరానట్టి దా
రాద్రిప్రోద్భవ సర్వహాంఛలను గా ♦ ఢాంధంబు సూర్యప్రభన్
భేదంబొకరణిన్ భవంబువిడఁగా ♦ భేదించి నిన్ గాంతురే !
వేదాంతాంచిత చిత్స్వరూపకుఁడ రా ♦ వే ! భీమలింగేశ్వరా ! 25

మ॥ తొలిజన్మంబున జేయుపాపమున ప్రా ♦ దుర్భావమౌ నాపదల్
తొలఁగన్ జేయఁగనౌనె సింహశరభా ♦ దుల్ పట్టఁనేణంబు భీ
తిలి జాబిల్లినిజేర, రాహుఖరసం ♦ దీప్తస్ఫురద్దంష్ట్రిఘా
తలు నొప్పింపవె ? తప్పనే కృతమనం ♦ తా ! భీమలింగేశ్వరా !

శా॥ కామక్రోధమదంబులం గెలిచి యో ♦ గంబంది చిత్తంబునన్
శ్రీమంతంబగు యోన్నమశ్శివ పురా ♦ రీయంచు భావించినన్
వే మోక్షంబొనగూర్చవే శుభమునే ♦ వేళందగంగూర్చవే
స్వామీ ! నీమహిమంబునెన్నతరమ ♦ బ్బా? భీమలింగేశ్వరా ! 27

శా॥ త్రోవందప్పితి దప్పిపుట్టెనని యెం ♦ తో భీతచేతస్కుఁడై
రావే యీశ్వర ప్రోవవే యనఘ ! సం ♦ రక్షింపవేయంచు తా
నావేళన్ మిముసన్నుతించు యితరం ♦ బౌ వేళలం గొల్వఁడ
య్యా విశ్వంబున భీతికే వెరుతు ర ♦ య్యా ! భీమలింగేశ్వరా ! 28

శా॥ దప్పిం దీర్చగ నేర్చునేగద భవ ♦ న్నామామృతంబెప్డు సొం
పొప్పన్ నీదగు రూపదర్శనము యం ♦ హోగ్రస్థదేహాధ్యులన్
చెప్పన్ రాని భవాంధమున్ గడపి ర ♦ క్షీభూతమోహాబ్ధిలో
తెప్పల్ దేల్చుఁగదా మహాత్మక కప ♦ ర్ది ! భీమలింగేశ్వరా ! 29

శా॥ పుట్టుంగాంచనిజన్మమే మనుజ సం ♦ భూతంబు నూ యందు నన్
పట్టుంగల్గిన దగ్గజన్మమదియుం ♦ బ్రాప్తించినన్ గొల్వఁడే
గట్టుందాల్పు ! గిబ్బరౌత ! విలస ♦ ద్గంగోత్తమాంగాయఁ ౦
చెట్టుల్ గాంచును ? ముక్తిమార్గము కప ♦ ర్ది ! భీమలింగేశ్వరా ! 30

మ॥ పరిపూర్ణుండవు నిర్వికల్పుఁడవు శో ♦ భారమ్యదేహుండవి
ద్ధరుచిన్ బ్రాఁపగు దేవతామణివి నా ♦ ద్యంతంబులున్ లేని ధీ

వరముఖ్యుండవు, సృష్టికారుఁడవు, దే ♦ వా నిన్నుమాసీశ్వరుల్
సరవింగానఁగలేరు మూర్ఖుఁడను గాం ♦ చన్ భీమలింగేశ్వరా! 31

మ॥ చవిటిన్నాటిన సస్యసంఘము క్రియన్ ♦ సంభ్రమంబునన్ మేటితే
కువమేఘుండు సువృష్టినించుకరణిన్ ♦ గోకారిజ్యోత్స్నల స
చ్ఛవినుగ్రాటవికిచ్చు జాడసారిదిన్ ♦ జర్పింపమూఢుల్ వినన్
జవిబోధించిన నీతి యట్లనగు నీ ♦ శా! భీమలింగేశ్వరా! 32

మ॥ జననాథాగ్రిణిలేని రాజ్యరమకం ♦ జాతారిలేనట్టి రా
త్రినగారారహితప్రవాద్యమును ప ♦ త్నీహీనభోగంబు స
జ్జనసాంగత్యములేని చెల్మియును గాం ♦ చన్ వ్యర్థముల్ ధాత్రిపా
వన రూపా సురశైలభూరి వరచా ♦ పా! భీమలింగేశ్వరా! 33

మ॥ కొడుకుల్ గల్గమి యెల్ల వేళలను, మా ♦ కుంగూర్తురీధాత్రినిన్
గడువన్ వారలె యూతకట్టులని కాం ♦ క్షన్ జూతురెప్పట్లునన్
కొడుకుల్ నూర్వురుగల్గరే మహికురు ♦ క్షోణీపసన్మౌళికిన్
బడయున్నేర్చెనె సద్గతుల్ విధిని సాం ♦ బా! భీమలింగేశ్వరా! 34

శా॥ కొండంబిండిగ గొట్టవచ్చును మహా ♦ కూపారమున్ దెప్పతో
గండాగొండిగ, సంచరింపఁగనగునా ♦ కాశంబునుం భూమియున్
రెండుం జేతులబట్టి తాళగతి ని ♦ ర్మింపంగవచ్చున్ పరిమూ
ర్ఖుండైనట్టి జడాత్మమానసము వ్యా ♦ కోచంబుగాఁజేయు నే
రండేవిజ్ఞుఁడునైన శూలధర శ ♦ ర్వా! భీమలింగేశ్వరా! 35

శా॥ దాఁగన్నేరవు జారచౌర్యములు గు ♦ ప్తంబెంతయో సేయఁగా
నాఁగన్నేరవు మృత్యువుంజరయు శు ♦ ద్ధాంతంబునందుండినన్
సాఁగన్నేరదు తాల్మిలేని ప్రభువా ♦ చాడంబరం బెంతయున్
భోగిప్రస్ఫుటకంకణా! శుభద! శం ♦ భూ! భీమలింగేశ్వరా! 36

మ॥ సరఘుల్ కూర్చి మరందకోశముల నెం ♦ చన్ పాంథలోకాళికిన్
గరమర్పించువిధంబునన్ ధనము నా ♦ కర్షించి సంపాద న
స్ఫురణంగాంచి జడుండురాజుల పరం ♦ బున్ జేయు చూడంగ నే
కరణింజేయుడు దానధర్మములు నీ ♦ కన్ భీమలింగేశ్వరా! 37

మ॥ ధనమాకూర్చితి కల్గఁగోరినటు సం ♦ తానంబు సంసారమా
గణుతింపంగను లేని నాళ్లు జరిగెన్ ♦ కానంగ రాదాయె నం
చు నరోత్తర్కిన్ హితకార్యముల్ జరిపి ♦ సంక్షోభించు పెంపేద స
జ్జనలోకంబున కీయఁడేత్కృశము కాం ♦ తున్ భీమలింగేశ్వరా! 38

మ॥ గురుసంఘాతము జూచి గారము మహిన్ ♦ గోటానకోట్లన్ స్ఫుర
ద్ధరణీదేవతలన్ గణించితివి సుస్తో ♦ త్రప్రీతులా శ్రీక వీ
శ్వరులంజూచితి మంచు నవ్వినను తిం ♦ పన్ బల్కునే మాత్రిమున్
ధరసీయందు ధనాఢ్యుఁ డాజడుఁడు శ్రీ ♦ దా! భీమలింగేశ్వరా! 39

మ॥ తనువుల్ శాశ్వతమంచు నెంచు దగపు ♦ త్రవ్రాతదారాది బం
ధనముల్ నిక్కవమంచు దాఁదలచు జిం ♦ తం జేయఁడే నిన్ను య
ట్టినిగూఢాత్ములనే క్రియన్ మనుతువే ♦ డిండీరశ్రీఖండ చం
దన తుల్యప్రతిభాసురూప పరమా ♦ త్మా! భీమలింగేశ్వరా! 40

మ॥ మతిమంతుండగు భూధవుండు తగ స ♦ మ్యగ్వాక్యసంప్రీతిఁ నా
శ్రితవర్గంబును కార్యసంగహత యా ♦ చింపంగ నోఁ దాల్మిచే
శతమచ్చుండును రాళ్ళకార్యపరతన్ ♦ సంస్తోత్రముల్ సల్పఁడే
ధృతికండిద్యుని తారకాసురుని భీ ♦ తిన్ భీమలింగేశ్వరా! 41

మ॥ పరసాంగత్యపుటుక్కి నెత్తిగున సం ♦ భావ్యప్రభాకీర్తి బం
ధురుఁడౌ వానికి నేసపాత్రమగు శ్రీ ♦ దుండైన గోత్రారి యు
ద్ధరుచిం బ్రాఁపగు పద్మకోశమున సం ♦ తాపించుచున్ దాఁగఁడే
వరమానీశ్వరు శాపలేశమున సాం ♦ బా! భీమలింగేశ్వరా! 42

శా॥ లోకంబుల్ సుముఖస్థితింబరఁగ మే ♦ లుం జెందతల్లోకముల్
వీకన్ శోభనుడింద దుఃఖములచేఁ ♦ బెంపొంద చర్చింపగాఁ
నీకారుణ్యముచేతనే బరఁగు వా ♦ ణీనాథ సంపూజితా!
శ్రీకంఠా! రిపుకంఠలుంఠన బల ♦ శ్రీ భీమలింగేశ్వరా! 43

శా॥ దక్షుండధ్వరమొప్పఁ జేయనటకున్ ♦ దాక్షాయణీ పిల్వకే
నక్షుద్రోక్తిని బోవ తారఁగనట గ ♦ ర్వాంధంబునం దూఁరపి
త్యక్షుప్రౌఢిని ప్రాణముల్ విడువ పీ ♦ రావేశతన్ వీరభ
ద్రాక్షుద్రస్థితిజంప జేసితివి కా ♦ వా! భీమలింగేశ్వరా! 44

మ॥ సురులున్ దైత్యులు జేరి పాల్కడలి ర ♦ జ్జుశ్రేణిగా పన్నగా
శిరహిన్నిల్పి కరంబు ద్రిప్పనట కీ ♦ లిజ్వాలకాంతిచ్ఛటా
సరణిన్ హాలహలంబు గల్గ నది యి ♦ చ్ఛావృత్తిగాఁ ద్రావి వే
పరిరక్షించవె దైత్యనిర్జరుల దే ♦ వా! భీమలింగేశ్వరా! 45

మ॥ వరసాహిత్యసముజ్జ్వలత్వమును సం ♦ భావ్యైకసౌంగార్యపుం
గరిమం జెందిననైన దుర్గుణుఁడు వి ♦ ఖ్యాతుండు గానేరఁ డి
ద్ధరుచిం బ్రాపగు రత్నసంతతులు మూ ♦ ర్ధ్నంబందునం దాల్చు భో
గిరసర్ద్వ్యాజ్యముగాదె శత్రుఫణి కే ♦ కీ భీమలింగేశ్వరా! 46

శా॥ చూడం జీమకు వస్తువేదయిన తా ♦ జూడ్కింబడంగానె యా
జాడల్ స్వీయకులంబు వారలకు వే ♦ జాటించి భక్షించు నా
జాడన్ మానవులింపుగా పొసగి యి ♦ చ్ఛంగూడి వర్తింపరే
క్రీడాఖేలనశైల! కంధరహరా! ♦ శ్రీ భీమలింగేశ్వరా! 47

మ॥ లలనాముద్దుమొగంబు గాంచితమి జె ♦ ల్లన్ చంద్రుఁగాఁ నెంచుభూ
షలచేరాజిలు కాయముంగని వెసన్ ♦ స్వర్ణభ్రమం జూచుగా
నిలయాంతోజ్జ్వల భీకరప్రతిమనా ♦ నేరందుతాఁ జూచి భూ
తిలసద్వైభవ పార్వతీహృదయ వే ♦ దీ! భీమలింగేశ్వరా! 48

మ॥ కమలాక్షీ కనకోపమాంగి విల స ♦ ద్గందేభకుంభ స్తనీ
సుమగంధీ మృగరాజమధ్యరమణీ ♦ చొక్కంపు పూగొమ్మ కో
మ్మ మదిష్టంబుల దీర్పవేయనుచు కా ♦ మప్రేరణన్ బల్కు మూ
ర్ఖమనీషార్భటి నెన్నగా వశమె శ ♦ ర్వా! భీమలింగేశ్వరా! 49

మ॥ వెలయన్ వేయి తురంగమేధములు పృ ♦ థ్విన్ సత్యమేకంబు నుం
దులలోఁ దూపఁగ సత్యమే బరువుగా ♦ దూఁగన్ ఘనంబంచు పె
ద్దలు వాక్రుత్తురుగాన సత్యము ♦ సదా ధ్యానించి యాచార ణో
జ్జ్వలతం బొందిన మేలు చెందును గిరీ ♦ శా భీమలింగేశ్వరా! 50

శా॥ సత్యంబే జగముద్ధరించు దగనా ♦ సత్యంబె మోక్షాబ్ధిలో
నిత్యత్వంబును సంఘటించు రహి హృ ♦ న్నీరేజమానందము

ద్రాత్యంతంబును బొంద జేయునిఁక • నేలా ! తర్కముల్ ధాత్రిలో
సత్యౌచిత్యుని మించ లేరితరు లీ • శా ! భీమలింగేశ్వరా! 51

మ॥ పదిమాసంబులు మోసి పెంచి సుఖసం • బంధంబులం గూర్చి యా
పదలం జెందగ నీక ప్రేముడిని యా • వత్ప్రాణముల్ బిడ్డపై
ముదమారంగను నిల్పి పెంపొదవగా • పుం జేయు దైవంబు త
ల్లి దయాశాలిని నెప్పుడుం దలపమే • లే ! భీమలింగేశ్వరా! 52

శా॥ ఉగ్గుం బోసియు పొత్తులందునుచి జో • లోయంచు నవ్యాజ స
మ్యగ్గానార్భటి పాట పాడుచును దీ • వ్యత్క్షీర పానంబుచే
బిగ్గం దేర్చుచు బూచిబూచి యని వే • భీతిల్లగాఁ జేయుచున్
బుగ్గల్ మూర్కొను తల్లి వేల్పుకద శం • భూ ! భీమలింగేశ్వరా! 53

శా॥ పొత్తిళ్లన్ డిగనీక యెల్లపుడు నా • పుణ్యాంబ ! నాముద్దు సం
పత్తా లేపరువంపు మూకయని తీ • వ్రంబైన వాక్ప్రౌఢిచేఁ
జిత్తానంద మొనర్చి సాఁకెదరు యో • చింపంగ దల్లుల్ సదా
బత్తిం జూపఁగ బోలువారి యెడ సాం • బా ! భీమలింగేశ్వరా! 54

శా॥ బాల్యంబాదున తల్లిదండ్రులు తగన్ • ప్రాయంబునం భర్త సా
కల్యంబైన జరాప్తి నాత్మజుల వా • క్యశ్రేణినే నమ్మఁగా
కల్యాణాంగుల కౌహితంబు తమద • క్షత్వంబునుం జూప సౌ
సీల్యప్రౌఢికి వైరమై జెలఁగుగా శ్రీ • భీమలింగేశ్వరా! 55

శా॥ పైకంబిచ్చిన దేమి కాకములు దు • ర్భావంబునుం బూని తా
మీఁకం బుచ్చినదేమి చూడఁగను సుం • తేనింగనం బోలరే
కాకంబుల్ జగతిన్ ప్రసిద్ధమృదు వా • క్యస్ఫూర్తునిం బోలె వా
రేకాలంబును మెచ్చరెద్దెను కప • ర్ది ! భీమలింగేశ్వరా ! 56

మ॥ వనమందుండిన నైన కాంతియు తవ • ప్రస్ఫారసౌధాంత పా
వననాళీకవిలోచనా కలితశుం • భచ్చామరాధిక్య నూ
తనవాతార్భకభోగ బాపుకము ప్రా • ప్తం బైన మీనామ చిం
తనలీలారతిఁ గాంచు మోతుము నవం • తా ! భీమలింగేశ్వరా! 57

మ॥ వినగాఁజెల్లును నెట్టివారయిన సం ♦ ప్రీతిన్ దగన్ జెప్ప భా
షణముల్ వేగము జెందకానుడి నుపే ♦ క్షా భావముం జెందకే
కనితథ్యంబౌ ఋతంబుగానిదియొ చ ♦ క్కంజూచి యాథార్థ్యమున్
గనునాతండె గుణాఢ్యుడీధరణి భ ♦ ర్గా! భీమలింగేశ్వరా! 58

మ॥ ధనమున్ విద్యయు గూర్చుసందడిని వృ ♦ ద్ధత్వంబు కాయచ్యుతిన్
కననట్టుల్ వచరింపగావలెను వీ ♦ కన్ ధర్మముల్ సేయుచో
ఘనదంష్ట్రోగ్రకరాళమృత్యుహతిఁదాఁ ♦ గన్పట్టుగా జేయువా
డౌనయుజ్ఞుండని పల్కురుత్తములు తం ♦ డ్రి! భీమలింగేశ్వరా! 59

మ॥ అలఁగన్ గోపము జెందకుండుటయు శాం ♦ నారూఢి నెవ్వేళ నె
గ్గులునొడ్లన్ వచియింపనట్టిదియు సం ♦ క్షోభంపు కాలంబునన్
తలవన్ బోలని సాహసక్రియయు త ♦ త్త్వజ్ఞాత నే జేరు నం
చలఘుస్వాంతులు నొక్కి చెప్పెదరు దే ♦ వా! భీమలింగేశ్వరా! 60

శా॥ కాయంబందున నాటినట్టిములులన్ ♦ గాలించిగాలించి సౌ
ఖ్యాయత్తస్థితిబుచ్చఁగానగును దీ ♦ యం బే మొడన్ లేక తా
నాయావేళలబెక్కు నిష్ఠురపువా ♦ క్యశ్రేణినాటంగ నా
యాయుక్తుల్ పచరింపగావెడలు న ♦ య్యా! భీమలింగేశ్వరా! 61

మ॥ పదవైశద్యము నర్థగౌరవము శో ♦ భారమ్యభావంబు పెం
పొదవంగల్గిన చంచలాక్షిబలె ధీ ♦ యుక్తిన్ ప్రబంధాళిస
త్పదవైశద్యము నర్థగౌరవము శో ♦ భారమ్యభావంబులన్
మృదురీతింబరగించువాడె కవి తం ♦ డ్రీ! భీమలింగేశ్వరా! 62

మ॥ నిజమీాధారుణిలో ధనంబె కడు వ ♦ ర్ణింపంగ సౌఖ్యప్రదం
బు జనావశ్యకమిద్ధకీర్తిదము సం ♦ పూజ్యైకయోగంబు నా
ర్యజనాపేక్షితమై జెలంగు విబుధ ♦ వ్రాతంబులీధాత్రి స
ర్వజనాః కాంచనమాశ్రయేత్త"నరె శ ♦ ర్వా! భీమలింగేశ్వరా!63

మ॥ సతిఁకృత్యంబును సేయదెంతయును దు ♦ శ్చారిత్రపుంగార్యముల్
ధృతిసేయంగను బుద్ధిజొన్పు సభలో ♦ దెల్లంబుగా మాటలా

దుఃతలంపే జనదెందు నెవ్వగని పా • టుం జెందు మర్త్యాళికిన్
క్షితిలోకేశ్వరు సృష్టి నెంచతరమా ? • శ్రీ భీమలింగేశ్వరా ! 64

మ॥ అనివార్యంబునవచ్చుకర్మమును భా • గ్యంబంచు భావించినన్
కనఁగాదుఃఖము సౌఖ్యముల్ సమత తా • గైసేసినేనిన్ భువిన్
కనఁగారానిముముక్షుకత్వమును తా • గాంచుంగదా శంకరా !
ధననాథప్రియ ! నిష్కళంక ! పరమా • త్మా ! భీమలింగేశ్వరా! 65

మ॥ కనులా, కల్మషపూతిగంధజలము • క్తద్వారకాచాంకముల్
చనులా ? క్షీరపరివాహవాహయుగమాం • సస్ఫార కంకాళముల్
వెనులా ? బంధురశల్యసంచయకళా • వేశైర్మకచర్మాఢ్యముల్
కని వామాక్షులఁగోరధన్యతయె భ • ర్గా భీమలింగేశ్వరా! 66

శా॥ సంసారంబను మేఘసంతతి గిరీ • శా నీదుసేవామరు
చ్ఛంసర్గంబున రూపుమాయును విప • ద్గాఢాంధముల్ చూడ వి
ధ్వంసంబౌగదనీదునామ పఠన • బ్రధ్నప్రభావ్యాప్తిచేన్
హంసాబ్జాగ్ని విలోచనా ! ప్రమథసే • వ్యా ! భీమలింగేశ్వరా! 67

మ॥ మనసా యాపదలం దరంగముల న • మ్మన్ రాని సంసారవా
ర్ధినెటుల్ దాఁటుదునంచు చింతిలకు ము • క్తిన్ శంభుసద్భక్తి నా
వనుదాటంగలవంచు నార్యజనముల్ • వాక్రుత్తు రద్దాని నే
ననయంబున్ ధృతిచింతజేసెదను దే • వా ! భీమలింగేశ్వరా! 68

శా॥ దేవా నీపదపంకజంబులను సం • దీప్తైక నీడస్థితిన్
లావణ్యంబున నాదుమానస మరా • ళశ్రేష్టముం జేరఁగా
నీవే ! ప్రస్తుతకాలమందునని శా • డేసిన్ నినుందల్ప న
ష్టావాతాదుల యడ్డుముందుగల వ • య్యా ! భీమలింగేశ్వరా! 69

మ॥ భవమన్ వారిధిలో మునింగినను ద్వం • దంబైన దుఃఖాదులన్
పవమానప్రహతిం గలంగినను దే • వా ! పుత్రదారాదిసం
భవపోష్యంబున గాసిఁజెందినను ది • వ్యంబైన మీనామసం
స్తవమే గాచును భూస్థలీజనుల నీ • శా ! భీమలింగేశ్వరా! 70

మ॥ శివ! యీశాన! పరాత్పరా! వరద! దా ♦ క్షిణ్యైకభావాంబుధీ!
పవమానప్రియ! భాస్కరాబ్జనయనా! ♦ బాలేందుమౌళీ! హరా!
భవ! మృత్యుంజయ! పార్వతీరమణ! సౌ♦భాగ్యప్రదా! ధీమణీ!
భవఘోరాగ్నిని నార్పమేఘుఁడవు, సాం ♦ బా! భీమలింగేశ్వరా!

శా॥ ఇంటం గావలియుండుమంచనగలే ♦ దే ప్రాణసంరక్ష నే
తంటాలేక యొనర్పరావె యని నే ♦ ధ్యానింపలేదే కదా!
చంటిం బూజలుసల్పి మోక్షమునుగాం♦క్షిం గాంక్షసేలేదు, ము
క్కంటీ కోరితి నొక్కటే భజన భ ♦ ర్గా! భీమలింగేశ్వరా! 72

మ॥ కర్షలంగోరను, వాజిసంఘముల నే ♦ గాంక్షించ సంక్రందన
స్థిరభోగంబులనొల్ల సారయుత పృ ♦ థ్వీభాగమాసింప, నీ
చరణాబ్జంబులె నిచ్చగోరితిని తు ♦ చ్ఛశ్రీలయాచింప సా
గరనైషంగ! ధరాశతాంగ! ధృతగం ♦ గా! భీమలింగేశ్వరా!

శా॥ జారత్వంబున వాంఛగల్గెనె ♦ మహే ♦ శా రాజభల్లాణు శ్రీ
నారీరత్నము గోరినావు, తగబో ♦ నంబుంగు బాళింప పా
త్రారాహిత్యమె పుట్టెలోమెసవ, భృ ♦ త్యస్తోత్రపారీణ సం
సారప్రస్థితబంధమోచన గిరీ ♦ శా! భీమలింగేశ్వరా! 74

శా॥ ఏచుట్టంబు గిరీశనీకు మునిజుం ♦ డింపారఁగాదెల్పు నీ
కా చంద్రుండెనయంగ నేమియగు న ♦ య్యా నెత్తిపైనుంచగా
నాచక్కిం బరగంగ నీవె కరుణా ♦ నారంబు విద్యోతిత
ప్రాచుర్యామితధీదితిప్రచయ! సాం♦బా! భీమలింగేశ్వరా! 75

మ॥ బలభిన్నీలగళంబు గూఢపదశో ♦ భారమ్య దేహంబు ను
జ్వలవైశ్వానర కీలజాలసమప్రాం ♦ చన్నేత్రముం జూచి భీ
తిల, సంసారకళంకపంకమయదీ ♦ ప్తిం జూచి భీతిల్లదం
చలమేలా! ననుజూడవేల? గిరిజా ♦ సా భీమలింగేశ్వరా! 76

శా॥ స్వర్ణగ్రావము కార్ముకంబు, రజతక్ష్మా ♦ ధ్రంబువాసంబు, సం
పూర్ణద్యోతమణీప్రముక్తచయసం ♦ భూతాబ్ధితూణంబు, శ్రీ

స్ఫూర్ణస్ఫారుఁడవై కరంబు సతతం ◆ బుఁ భిక్షమంచేగదో
కర్ణభ్రాజితకుండలా ! తగునె యే ◆ గఁ భీమలింగేశ్వరా ! 77
శా॥ పెట్టన్ సొమ్ములులేక పాములనె దీ ◆ ప్తిన్ వాల్తువెల్లప్పుడున్
కట్టన్ గుడ్డలులేక తాల్చెదవు నా ◆ గశ్రేష్ఠచర్మంబునుం
కట్టా ? యెట్టులొసంగె కన్యకను యా ◆ త్మ్మాభృత్ప్రకాండుండు నో
గట్టుందాల్పుప ! దెల్పవే ! శివద భ ◆ ర్గా ! భీమలింగేశ్వరా ! 78
మ॥ పునకల్ పేరులుగా ధరించితివి, యా ◆ బోతున్ ముదంబొప్ప వా
హనరాజంబుగ బట్టినావు, కడలన్ ◆ హశాసైనచేలంబుగా
ననయంబున్ ధరియించివించితివి వా ◆ ర్హ్వా నిన్ను యేఫాటివా
నినిగా బోల్చినుతింపగావలెనో? తం ◆ డ్రీ భీమలింగేశ్వరా ! 79
శా॥ పూలన్ ఉవ్విన దేహహీనునిగ యు ◆ న్మాలించినా వెంతయున్
రాలన్ ఉవ్విన నేమిచేసెదవొ గా ◆ రాకేందుచూడామణీ!
నీలీలావిషయాకముల్ బొగడవ ◆ ర్ణింపంగ నేజాల గౌ
రీలీలావతిలోల ! కాలహా ! పురా ◆ రీ ! భీమలింగేశ్వరా! 80
మ॥ కుధరాగ్రింబులె కేళి సద్మములు ము ◆ క్కుంసాచుదయ్యంబులే
పృథుసైన్యంబులు బొబ్బపెన్మకపు తో ◆ లేసీకుపైవల్వయా
విధివే పుత్త్రయెకూటిపుట్టిక కదే ◆ పెంపేదలేజూడ నీ
పృథివిన్ భాగ్యములెట్లొసంగెదవు తం ◆ డ్రీ ! భీమలింగేశ్వరా! 81
మ॥ కలుషాంధంబు లడంపనీప్రతిభవి ◆ ఖ్యాతార్క సంక్రాంతి మా
యలరాజిల్లెడు రాక్షసావళుల సం ◆ హారంబు గావింప నీ
బలమత్యుగ్రధనంజయప్రతిభ దే ◆ వా ! నీప్రతాపంబు యే
వలనన్ వర్ణనసేయగానగును శ ◆ ర్వా ! భీమలింగేశ్వరా ! 82
మ॥ జలసంభూతములైన ఫేనములు శు ◆ మ్మస్ఫారధూమంబు ను
జ్వలదీపోద్ధితమైన వెల్గురవి చం ◆ చద్భానుకాంతిచ్ఛటా
కలనంబున్ తమమాయనేగలుగు భి ◆ క్షుభ్రాజితాన్నప్రియా
గళవిభ్రాజితకాల ! కాలహర ! భ ◆ ర్గా ! భీమలింగేశ్వరా ! 83

శా॥ నీటన్ వహ్నినికాష్ఠమందు బయలన్ ♦ నీ రేజమందున్ దగన్
ద్రొటన్ భూమిని వాయువందు సకల ♦ ప్రాణంబులందున్ నిరా
ఘాటప్రక్రియ నీవెయెల్లపుడు సం ♦ క్రాంతుండవై భ్రాజమా
నాటోపంబున వెల్గుచుండెదవు దే ♦ వా! భీమలింగేశ్వరా! 84

శా॥ అజ్ఞానంబున సంభవించుఁదగ దుః ♦ ఖావాప్తియజ్ఞాన మా
త్మజ్ఞానంబున రూపుమాయు రహియా ♦ త్మజ్ఞానసంస్పృష్టి నీ
యాజ్ఞంగల్గును నీవకారకుఁడవ ♦ య్యాభూతసంస్పృష్టికిన్
ప్రజ్ఞానైకధురీణ! దేవహిత! సాం ♦ బా! భీమలింగేశ్వరా! 85

శా॥ నామంబుల్ క్రియలున్ సురూపములు ధ ♦ న్యత్వంబునందోచు ని
ద్రామూలంబున సానుభూతిబలె వి ♦ ద్యాశూన్యతంజేసి గా
కేమిన్ సత్యముగాదు జ్ఞానికది బ్ర ♦ హ్మాభూతమై దోఁచుగా
భూమిన్ జిన్మయమంచుజెప్పెదరు శం ♦ భూ! భీమలింగేశ్వరా! 86

మ॥ అపరిచ్ఛిన్నము నద్వితీయమును నా ♦ ద్యంత ప్రశూన్యంబునై
విపులంబ్రహ్మము నొక్కటైవెలుఁగు సం ♦ ప్రీతిన్ సదానందమై
అపరూపాంచిత! నీదురూపమె క నా ♦ యాభావనల్ పొందు న
ట్టి పరబ్రహ్మము నెప్పుడుందలతు తం ♦ డ్రీ భీమలింగేశ్వరా! 87

మ॥ యమపాశంబులు ముట్టగానపుడు దే ♦ వా! నీదునామంబు వే
గమదింజొచ్చునిదేమొ భీతిమెయి వి ♦ ఖ్యాతంబుగానిప్పుడే
ప్రమదంబొప్పగనెంతు నీశ! హర! కై ♦ రాస బోగిరాట్కంకణా!
సుమబాణాంతక! పార్వతీరమణ! యో ♦ చున్ భీమలింగేశ్వరా! 88

శ్రీరామప్రియనామబోధయుత గా ♦ ఢ కామినీకాను, గం
భీరాబ్ధిస్థిరశౌర్య! భక్తపలదా! ♦ భీమా! జగన్నాయకా!
మేరుగ్రావశరాసనా! గిరిశ! ల ♦ క్ష్మీనాధసంసేవ్య! యీశా
రక్షింపుము కామితార్థమిడి, దీ ♦ క్షన్ భీమలింగేశ్వరా! 89

వరదాక్షిణ్యగుణైక ధీర! కరుణా ♦ పారీణహృత్పద్మ! పీ
వరమాలింగిత బాహుయుగ్మమునివ ♦ ర్యస్తుత్య గౌరీపతీ!
దరనీహారపటీర శుభ్రయశ! దై ♦ త్యారాతి! సంపూజితా!
కరసంఘట్టితశూల భక్తజన లే ♦ ఖత్మజ! సర్వేశ్వరా!
విరసంబేలర బ్రోవరారనను పృ ♦ ధ్విన్ భీమలింగేశ్వరా! 90

నుతిసేతుందగ భూతిచే నెనయఁగా ♦ నూల్గొల్పుమిచ్ఛారతిన్
తతహేమాచలచాప! క్రూరజనవి ♦ ధ్వంసప్రభావోన్నతా!
పతివంచున్ దలపోసినాఁడ ధృతిగా ♦ వం రావ కోపంబ వా
ద తగన్ పోషణసేయరాద సురవం ♦ ద్యా! భీమలింగేశ్వరా! 91

మ॥ తిరమైనట్టిది తేజుతేజు తలపై ♦ దీపింపనెల్లప్పుడున్
బరగన్ దాల్చిన నారినారి పయిస్వ ♦ ప్నంబందు పెందూఁపుతూఁ
పురహిన్ వెల్గెడి తేజులంది తగము ♦ ప్రోళ్ళన్ మసింజేయు వే
కరసందీప్తకురంగ భక్తజన సం ♦ గా! భీమలింగేశ్వరా! 92

శా॥ హేవిశ్వేశ్వర! హేకృపాజలనిధీ! ♦ హేశైలకన్యాపతీ!
హేవిద్యోతిత వీతిహోత్రనయనా! ♦ హేభక్తమందార! యం
చేవేళన్ మిముసన్నుతించెదరు యో ♦ గీశాళులెంతేని మో
క్షావాప్తిస్థితి మీనకేతనకృతాం ♦ తా! భీమలింగేశ్వరా! 93

మ॥ నిరతంబున్ నిను సన్నుతించెదరు హృ ♦ న్నీరేజముంజేర్చి యా
పరమేష్ఠిప్రముఖామరుల్ గరిమ శో ♦ భారమ్యముల్ వారికిన్
స్థిరదిన్ గూర్చితి వట్టులేనుగిని దా ♦ సుంగావభారంబ బం
ధురశూలోజ్జ్వలహస్త! శీతగుణ సిం ♦ ధూ! భీమలింగేశ్వరా। 94

శా॥ రక్షఃశిక్షణ పక్షివాహనుత! హ ♦ ర్యక్ష ప్రతాపోన్నతా!
దక్షధ్వంసక! భోగిరాడ్వలయ! ప్ర ♦ త్యక్షపరిభావేక్షణా!

నక్షత్రాధిప కర్మసాక్షి బుధ సం ◆ త్రాణాక్షబుక్షధ్వజా !
అక్షుద్రోగ్రప్రతాపదక్ష ! సురసం ◆ తా ! భీమలింగేశ్వరా ! 95

మ॥ పరగంధార్థునిపై సుమాతరుణిపై ◆ భల్లాణుపై కీలిపై
సురసంఘంబులపై మహాజనకుపై ◆ శుభ్రాంశుపై గల్గు ని
ంబేర్మిను నన్నుఁజూడదగు దే ◆ వా ! దీనభావుండ సా
ంగజటాస్థలీనినద గం ◆ గా భీమలింగేశ్వరా ! 96

దివ్యల్ సురసిద్ధసాధ్యవరులున్ ◆ కంజాతజాతాదులున్
సంధానార్భటి వేదవాక్యముల స ◆ త్రాంతంబు సేవింపగా
గంధేభాసురహార వెల్గెదవుగా ◆ కైలాస సంవాసివై
అంధప్రక్రియునన్ను నేల దగ ద ◆ య్యా ! భీమలింగేశ్వరా ! 97

శా॥ ఆదిన్ సృష్టికిఁ గారణుండెవఁడు బ్ర ◆ హ్మాదిలోకంబులన్
వేదాంగంబులనుం బురాణముల నే ◆ వేద్యుండు గల్పించె నిం
పై దీప్తంబుగ వెల్గు ప్రాణులకు నే ◆ ప్రజ్ఞానుఁడో మూలమా
శ్రీదేవుండవు నీవ యెంచగను తం ◆ డ్రీ ! భీమలింగేశ్వరా ! 98

మ॥ జయసర్వేశ్వర ! శాశ్వతా ! గిరిధరా ! ◆ సర్వంసహావందితా !
జయయీశాన ! ముకుందవందిత పదా ! ◆ చంచత్కటాక్షోదయా !
జయకాత్యాయని నాయకా ! శశిధరా ! ◆ సంక్రందనాభ్యర్చితా !
జయమృత్యుంజయ జూలకల్లు పురవా ◆ సా ! భీమలింగ్వేరా ! 99

శా॥ వైయాసిస్తుత శాలివాహన శకా ◆ బ్దస్ఫూర్తిరాజిల్లు వా
ఖ్యాయుక్తంబుగ బాణవేద కకుభ ◆ త్సోమ సంఖ్యానాటికిన్
ధీయుక్తిన్ శతకంబొనర్చితిని పృ ◆ థ్విన్ చంద్రతారార్కమై
నీయంశంబున వెల్గుగాత మృగపా ◆ ణీ ! భీమలింగేశ్వరా ! 100

శా॥ శానంపూడి సువంశసంభవుఁడ ప్రాం ◆ చజ్జాలకంటి స్థిర
స్థానీయుండను ధాత్రినిన్ వరద యాం ◆ చన్నామధేయుండ నీ
ధ్యానాసక్తుఁడ భక్తితోడ శతప ◆ ద్యశ్రేణినింగూర్చి నీ
కేనర్పించితి సుమ్ముచేకొను కప ◆ ర్దీ ! భీమలింగేశ్వరా ! 101

శ్రీభీమలింగేశ్వరార్పణ మస్తు

స్వస్త్యస్తు.

గుంటూరు : కన్యకా ముద్రాక్షరశాలయందు
పెండేల చక్రపాణి సోదరులచే ముద్రింపబడినది.